# కోలాహలంగా వైద్య కళాశాల ప్రారంభం




**నర్సంపేట, –నవభూమి:** సభలో ప్రసంగిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ. చిత్రంలో (ఎడమ నుంచి కుడికి) ఎమ్మెల్యేలు దొంతి మాధవరెడ్డి, మురళీ నాయక్, కలెక్టర్ సత్యశారద, మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, 'కుడా' ఛైర్మన్ వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర వైద్య విద్య సంచాలకులు డాక్టర్ వాణి.మారుమూల ప్రాంతంలోని నిరుపేదలకు వైద్య సేవలు ఇక చేరువ కానున్నాయి. వరంగల్ జిల్లా నర్సంపేటలో రూ.186 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ వైద్య కళాశాల, ఆసుపత్రి ప్రారంభోత్సవం గురువారం పండగ వాతావరణంలో జరిగింది. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సారథ్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరయ్యారు. ఆయనతోపాటు రెవెన్యూశాఖ, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.పాకాల వైద్య కళాశాలగా నామకరణం నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాలను పాకాల వైద్య కళాశాలగా నామకరణం చేయాలని స్థానికులు కోరుతున్న విషయాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి దామోదర రాజనర్సింహ ఆమోదం తెలిపారు. ఇక నుంచి పాకాల ప్రభుత్వ వైద్యశాలగా పిలవాలంటూ సభావేదికపై ప్రకటించారు.అతిథులకు ఘన స్వాగతం ముగ్గురు మంత్రులు హైదరాబాద్ నుంచి ఒకే హెలికాప్టర్‌లో మధ్యాహ్నం 12.25 గంటలకు నర్సంపేటలో దిగారు. అక్కడి నుంచి ప్రభుత్వ వైద్య కళాశాలకు చేరుకున్న వారికి స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా పాలనాధికారి సత్యశారద, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్‌దాస్‌లు స్వాగతం పలికారు. మంత్రులు మొదట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ప్రారంభించి ఆవరణలో మొక్కలు నాటారు. తర్వాత వైద్య కళాశాలను ప్రారంభించి అన్ని విభాగాలను పరిశీలించారు. వైద్య విద్య బోధనలో భాగంగా ఏర్పాటు చేసిన అస్థిపంజరాలను పరిశీలించారు. అనంతరం ఇదే ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌లో మంత్రులు అల్పాహారం చేశారు.మధ్యాహ్నం 1.40 గంటలకు ప్రభుత్వ వైద్య కళాశాల, వైద్యశాల భవనాల ఎదుట ఏర్పాటు చేసిన సభావేదికకు చేరుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ.. వచ్చే ఏడాది నాటికి వైద్య కళాశాలను సొంత భవనం నిర్మించి తరగతులు నిర్వహించేలా చూడాలని మంత్రులను కోరారు. మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవరెడ్డి ఎంతో పట్టుదల కలిగిన ప్రజా నాయకుడని కొనియాడారు. ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఐదు వైద్య కళాశాలలు మంజూరైనా అన్నింటికంటే ముందుగా నర్సంపేట వైద్య కళాశాలను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు.పాకాల వైద్య కళాశాలను ఈ సంవత్సరం 50 సీట్లతో ప్రారంభించారు. భవిష్యత్తులో 250 వరకు సీట్లను పెంచుకోవచ్చని ప్రిన్సిపల్ దివ్వెల మోహన్‌దాస్ వివరించారు.మహిళలకు రూ.4 కోట్ల చెక్కుల పంపిణీ మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖలు పట్టణంలోని స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు రూ.4 కోట్ల విలువైన చెక్కులు అందించారు. స్థానిక ఎస్‌బీఐ బ్యాంకు తరఫున 15 స్వయం సహాయక సంఘాలకు చెందిన 157 మంది సభ్యులకు రూ.2 కోట్ల చెక్కులు పంపిణీ చేశారు. యూనియన్ బ్యాంకు అధికారులు 16 స్వయం సహాయక సంఘాల్లోని 120 మంది మహిళలకు రూ.2 కోట్ల చెక్కులు అందజేశారు.

# మహిళలకు అండగా సఖి కేంద్రం - అవగాహన సదస్సు









# నవభూమి వరంగల్

అనుబంధం

21 సెప్టెంబర్,2024 శనివారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


## సీసీ కెమెరాల ఏర్పాటుతో

# నేరాల కట్టడి

- ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీస్‌లతో సమానం
- కాటారం ఎస్‌ఐ మ్యాక అభినవ్




**కాటారం,సెప్టెంబర్ 20 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గంగారం క్రాస్ రోడ్ వద్ద కాటారం ఎస్‌ఐ మ్యాక అభినవ్ ఆద్వర్యంలో శనివారం ఉదయం ప్రజలకు,వ్యాపారస్తులకు సీసీ కెమెరాల పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, నేరాలను కట్టడి చేయవచ్చని కాటారం ఎస్‌ఐ మ్యాక అభినవ్ అన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్‌ఐ మాట్లాడుతూ నేరాల నియంత్రణ,శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహద పడుతాయన్నారు.గంగారం క్రాస్ రోడ్ ప్రజలు,ప్రజా ప్రతినిధులు, వ్యాపారస్తులు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చని,దొంగతనాలు నివారించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు.రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి పోలీసులకు మూడో నేత్రంగా ఉపయోగ పడుతుందన్నారు.ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని,ప్రతీ గ్రామంలో ప్రధాన కూడళ్లలో దాతల సహకారంతో సీసీ కెమెరా లను ఏర్పాటు చేసుకోవాలన్నారు.సీసీ కెమెరాల ఏర్పాటుతో నేర నియంత్రణ సాధ్య మవుతుందని,నేరాలకు గాని, అసాంఘిక కార్య క్రమాలు జరిగినప్పుడు సంబంధిత నిందితులను త్వరగ గుర్తించేందుకు వీలు ఉంటుందన్నారు.సీసీ కెమెరా లను ఏర్పాటు చేయడం వల్ల గ్రామాలకు మంచి గుర్తింపు లభిస్తుందన్నారు.ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్‌లు,గ్రామంలో బెల్టుషాపులు నిర్వహిస్తే మాకు సమాచారాన్ని అందిస్తే వాటిపై చర్యలు తీసు కుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాటారం ఎస్‌ఐ మ్యాక అభినవ్,గ్రామ ప్రజలు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని పలు గ్రామాలలో డ్రై డే కార్యక్రమాలు

### ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.మౌనిక

### విలాసాగర్ గ్రామంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం











**కాటారం,సెప్టెంబర్ 20 నవభూమి ప్రతినిధి:** కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల పలు సబ్ సెంటర్ లలో శుక్రవారం డ్రై డే కార్యక్రమాలు నిర్వహించారు.విలాసాగర్ గ్రామంలో శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించి,ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి అవసరం ఉన్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.గ్రామంలో డ్రై డే కార్యక్రమం నిర్వహించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని గ్రామ ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని,దోమలు కుట్టకుండా, పుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పరిసరాల్లో కొబ్బరి బోండాలు,పాత టైర్లు,ప్లాస్టిక్ కవర్లు లేకుండా చూసు కోవాలని సూచించారు. మన ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్, కలరా, చికెన్ గున్యా వ్యాధులు వ్యాప్తి చెందుతాయని తెలిపారు.గర్భిణీ స్త్రీలు,బాలంతలకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ప్రజలు జ్వరం వచ్చిన వెంటనే ఆరోగ్య కార్యకర్తను గాని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను గాని సంప్రదించాలని, అశ్రద్ధ చేయకూడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాటారం వైద్యాధికారిని డాక్టర్.మౌనిక, ఏంఎల్ఏచ్ పి డాక్టర్ సుమన్,డాక్టర్ ప్రియాంక,హెల్త్ సూపర్ వైజర్ సరళ,హెల్త్ అసిస్టెంట్స్ టీ.సమ్మయ్య,కాపర్తి రాజు ఏఎన్ఎం రజిని,ఆశా రజిత పాల్గొన్నారు.

## మహిళలకు అండగా సఖి కేంద్రం -

# అవగాహన సదస్సు

◆ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ అక్కపల్లి గాయత్రి

**కాటారం,సెప్టెంబర్ 20 నవభూమి ప్రతినిధి:**స్త్రీలను హింసించకుండా, స్త్రీలకు సమాజంలో స్వేచ్ఛనిస్తూ వారి హక్కులకు భంగం కలగకుండా ప్రతి ఒక్కరూ చూసుకుంటూ ఆనందంగా కుటుంబంతో జీవించాలని సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ గాయత్రి అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ చిన్నయ్య ల ఆదేశాల మేరకు కాటారం మండల కేంద్రం లోని రైతు వేదికలో జరిగిన మండల సమాఖ్య కార్యక్రమంలో పాల్గొని సమాజంలో మహిళలు, బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు,వారిపై జరిగే వేదింపులపై సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ గాయత్రి మాట్లాడారు.స్త్రీలపై జరిగే హింసను నివారించడం కోసం,స్త్రీలపై హింస జరిగినప్పుడు ప్రతి ఒక్కరు స్పందించి,హింసించ బడిన మహిళలకు చేయూత నిస్తూ మానవత్వం చాటుకోవాలని,సమాజంలోని పురుషులు స్త్రీలను హింసించ కుండా చూసుకొని వారితో కలిసి సంతోషంగా జీవిస్తూ,వారి స్వేచ్ఛకు,హక్కులకు భంగం కలగకుండా కాపాడుకొంటూ,స్త్రీ లను అన్ని రంగాల్లో రానించే విదంగా కుటుంబసభ్యులు సపోర్ట్ చేయాలని కోరారు.ఎక్కడైనా స్త్రీ హింసకు గురైతే వెంటనే 181 టోల్ ఫ్రీ నెంబర్ కానీ,100 కానీ ఫోన్ చేయాలని, విద్యార్థినులు అయితే 1098 కి కాల్ చేయాలని కోరారు.బాధిత మహిళకి సఖి కేంద్రం ఎల్లవేళలా ఒక తల్లిలా అందుబాటు లో ఉంటు హక్కున చేర్చుకుని బాదిత మహిళకు సపోర్ట్ చేస్తూ,ఐదు రకాల సేవలు అయినటువంటి కౌన్సిలింగ,న్యాయ సహాయం,వైద్య సహాయం, పోలీస్ సహాయం,తాత్కాలిక వసతితో పాటు బాధిత మహిళకి సఖి కిట్టును కూడా ఉచితంగా అందిస్తుందని తెలిపారు.ఆపదలో ఉన్న మహిళ వెంటనే సఖి టోల్ ఫ్రీ నెంబర్ 8500 009433 కి కాల్ చేస్తే,మా సిబ్బంది వెంటనే స్పందిస్తారని, మహిళా సఖి సెంటర్ కి రాలేని పరిస్థితిలో ఉంటే మా టీం వెళ్లి మహిళని రక్షించి సఖి సెంటర్ కు తీసుకువచ్చి అమే సమస్య పరిష్కరిస్తుందని తెలిపారు. ఈ






కార్యక్రమంలో అడిషనల్ డిఆర్ డిఓ గోవింద్,ఎపియమ్ లవన్ కుమార్,సోషల్ కౌన్సిలర్ మాదవి,మండల సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

## వేధిస్తున్న అసౌకర్యాలు..

# ఆటకెక్కుతున్న చదువులు

**కన్నాయిగూడెం-నవభూమి:** గిరిజన సంక్షేమ శాఖ, ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గిరిజన ప్రాథమిక పాఠశాలల నిర్వహణ అయోమయంగా, అధ్వానంగా మారింది.కన్నాయిగూడెం మండలంలోని సర్వాయి, వెంకట్రావుపల్లి, గంగూడెం, గుట్టలగంగారం, గుట్టలబోరు, కన్నాయిగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు నిర్వహణపరంగా అట్టడుగు స్థాయిలో ఉన్నాయి. ఈ పాఠశాలల్లో ఉపాధ్యాయులు సరిగ్గా లేకపోవడంతో విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు. మండలంలోని ప్రాథమిక పాఠశాలల స్థితిగతులను తెలుసుకోవడానికి 'న్యూస్టుడే' క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపింది. గుట్టలబోరులో మంత్రి సీతక్క చొరవతో మళ్లీ ప్రారంభించిన పాఠశాలలాగే మిగతా వాటికి ప్రాణం పోయాలని గిరిజనులు కోరుతున్నారు.కన్నాయిగూడెం బడికి వెళ్లే దారి బురదమయం ఇటీవల మంత్రి సీతక్క పదేళ్ల క్రితం మూతపడిన గుట్టలబోరు బడిని తెరిపించడంతో పాటు ఉపాధ్యాయుడిని కేటాయించారు. దీంతో ఆ పాఠశాల పునరద్ధరణకు నోచుకుంది. ఈ పాఠశాలలో ముగ్గురు మాత్రమే విద్యార్థులు ఉన్నారు. ఈ ముగ్గురు కూడా మొన్నటి వరకు తుపాకులగూడెం బడి విద్యార్థులే.గుట్టలగంగారం బడిలో ఒక్క ఉపాధ్యాయుడు ఉండగా కేవలం ఐదుగురు విద్యార్థులు మాత్రమే ఉన్నారు. ఏదైనా పని మీద ఉన్న ఒక్క ఉపాధ్యాయుడు రాకపోయినా పాఠశాల మూతపడాల్సిందే.వెంకట్రావుపల్లిలో ప్రస్తుతం పాఠశాల భవనం మరమ్మతుల జరుగుతుండడంతో అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్నారు. ఈ పాఠశాలలో పది మంది వరకు విద్యార్థులు, ఒక్క ఉపాధ్యాయుడు ఉన్నారు.కన్నాయిగూడెంలో విద్యార్థుల సంఖ్య ముప్పై వరకు ఉన్నప్పటికీ శాశ్వత భవనం లేకపోవడంతో అద్దె ఇంట్లో కొనసాగిస్తున్నారు. వర్షం పడినపుడు ఇబ్బందులు పడు తున్నారు. 317 జీవో ప్రకారం వచ్చిన ఇక్కడి ఉపాధ్యాయుడు బదిలీ అయినప్పటికీ రిలీవ్ చేయకపోవడంతో ఆయన ఐటీడీఏ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు.వెంకట్రావుపల్లిలో పాఠశాల భవనాన్ని పశువుల పాక కోసం ఉపయోగిస్తున్నారు. ఇక్కడ విద్యార్థులు నలుగురు ఉన్నారు. పక్కనే చిన్న ఇంట్లో పాఠశాల నిర్వహిస్తున్నారు. దీంతో పాఠశాల ఎప్పుడు తీస్తారో బంద్ చేస్తారో తెలియని పరిస్థితులు ఉన్నాయి. ఇక్కడ ఉపాధ్యాయుడు కూడా బదిలీ అయినా రిలీవ్ చేయకపోవడంతో ఐటీడీఏ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.సర్వాయిలో గత నెలల్లో ఉపాధ్యాయుడు పదోన్నతి మీద వెళ్లారు. తర్వాత కొత్త ఉపాధ్యాయులను కేటాయించలేదు. దీంతో పాఠశాల మూతపడింది. శిథిలావస్థలో ఉన్న ఈ పాఠశాల భవనానికి మరమ్మతులు జరుగుతున్నాయి. పాఠశాల మూతపడడంతో 15 మంది విద్యార్థులు విద్యకు దూరమై ఇళ్లకే పరిమితమయ్యారు.



# సీపీఎస్‌ను వెంటనే రద్దు చేయాలి

## తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పెండెం మధుసూదన్









**కాటారం,సెప్టెంబర్ 20 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పెండెం మధుసూదన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగ ఉపాధ్యాయుల సామాజిక భద్రతను కల్పిస్తూ సీ పీ ఎస్ ను వెంటనే రద్దు చేయాలని, పెండింగ్ డిఎ లను వెంటనే విడుదల చేయాలని, దసరా కానుకగా పీఆర్సి నీ ప్రకటించాలని,317 జీవో బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలన్నింటినీ పరిష్కరించి వెంటనే ఉపాధ్యాయ నియామకాల ను చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పె%శీ%డెం మధుసూదన్,జిల్లా ఆడిట్ కన్వీనర్ పరం సింగ్, జిల్లా ఉపాధ్యక్షులు హట్కర్ సమ్మయ్య, బెజుగం సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కాటారం,సెప్టెంబర్ 20 నవభూమి ప్రతినిధి:** కాటారం 33 కేవీ సబ్ స్టేషన్ పరిది లోని ధన్వాడ సబ్ స్టేషన్ పవర్ ట్రాన్స్ ఫార్మర్ మరమ్మతుల కారణంగా శనివారం రోజున ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు కాటారం సబ్ స్టేషన్ పరిది లోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని,వినియోగదారులు గమనించగలరని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ మెఘనాథ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.



# స్వచ్ఛత హి సేవ కార్యక్రమంపై అవగాహన

## ధన్వాడ గ్రామ పంచాయతీ ని సందర్శించిన అధికారులు







**కాటారం,సెప్టెంబర్ 20 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామంలో శుక్రవారం రోజున డిఎల్ పిఓ, మండల పంచాయతీ అధికారి వీరస్వామి స్వచ్ఛత హి సేవ కార్యక్రమం లో బాగంగా గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ప్రజలకు,మహిళ లకు అవగాహన కల్పించారు.స్వచ్ఛత హి సేవ లో బాగంగా రహదారులను శుభ్ర పరుచుట,పిచ్చి మొక్కలను తొలగించుట,డ్రైనేజీలు క్లియర్ చేయడం లాంటి కార్యక్రమాలు నిర్వహించారు.డ్రై డే సందర్భంగా ఇంటి పరిసరాల్లో నీరు నిలువ లేకుండ,పాత్రలలో దోమలు,ఈగలు పడకుండా చూడాలని,దోమల నివారణకు పలు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛత గురించి వివరిస్తూ అవగాహన కల్పించారు.కొన్ని వీధులలో శానిటేషన్ పనులు చేపట్టారు.తడి చెత్త,పొడి చెత్తను ట్రాక్టర్ సహాయంతో గ్రామ పొలిమేర లకు తరలించారు.ఈ కార్యక్రమంలో డిఎల్ పిఓ, ఏంపీఓ,గ్రామ పంచాయతీ కార్యదర్శి,గ్రామ ప్రజలు,పంచాయతీ సిబ్బంది,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ మహిళా సభ్యత్వ నమోదు

**కాటారం,సెప్టెంబర్ 20 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల కేంద్రం లోని గారెపల్లిలో ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అంగోతూ సుగుణ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మహిళా సభ్యత్వాలు నమోదు చేశారు.గ్రామంలో మహిళలు చురుకుగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాలు నమోదు చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అంగొత్తు సుగుణ,చింతకాని మాజీ ఎంపీటీసీ ఉడుముల విజయ రెడ్డి, డిఏంసిసి జనరల్ సెక్రటరీ ఏలుబాక సుజాత, మహిళా కార్యకర్తలు,గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# పౌరసేవల్లో పైరవీల జోరు!




**వరంగల్ –నవభూమి:** కంచే చేను మెసినట్లు'గా ఉంది గ్రేటర్ వరంగల్‌లో పౌరసేవల తీరు. దళారులను కట్టడి చేయాల్సిన అధికారులు, ఉద్యోగులే పైరవీకారులుగా మారారు.బల్దియా ప్రధాన కార్యాలయంలో ఏ విభాగంలో చూసినా.. పైరవీల దందా సాగుతోంది. కిందిస్థాయి ఉద్యోగులపై ఫిర్యాదులు వస్తున్నా.. వింగ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. పన్నులు, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, గణాంక, జనన, మరణ విభాగాల్లో పైరవీలు ఎక్కువగా జరుగుతున్నాయి. కొందరు కార్పొరేటర్లు, సామాజిక కార్యకర్తలు ఫిర్యాదులు చేయడంతో గురువారం ఉదయం కమిషనర్ డా.అశ్విని తానాజీ గ్రేటర్ ప్రధాన కార్యాలయంలో తనిఖీలు నిర్వహించారు.ఇవిగో సాక్ష్యాలు..జనన, మరణ విభాగంలో 'బర్త్, డెత్' ధ్రువపత్రాల జారీలో తీవ్రమైన జాప్యం జరుగుతోంది. ప్రజారోగ్య విభాగం ఉద్యోగులు, ఒప్పంద సిబ్బంది ద్వారా వెళ్తే త్వరగా ధ్రువపత్రాలు జారీ అవుతున్నాయి. ఈ విషయమై జరిగిన గొడవలో నాలుగురోజుల క్రితం ఓ చిరుద్యోగిపై ప్రైవేటు వ్యక్తి దాడి చేసినట్లు తెలిసింది. ఒక్కో ధ్రువపత్రానికి రూ.500– రూ.1000 వసూలు చేస్తున్నారు.టీఎస్–బీపాస్ ద్వారా వచ్చే సాధారణ గృహ నిర్మాణ అనుమతుల్లో కిందిస్థాయి ఉద్యోగులే పైరవీలు చేస్తున్నారు. డబ్బులిస్తే తొందరగా పరిష్కార్శ లభిస్తుంది. లేదంటే రోజుల తరబడి తిరగాల్సిందే.పూర్తయినా అభివృద్ధి పనుల బిల్లులు ఇప్పిస్తామంటూ.. ఓ ఇంజినీరింగ్ అధికారి, కమిషనర్ పేషీలో పనిచేసే ఉద్యోగి గుత్తేదారుల నుంచి డబ్బులు వసూలు చేశారని తెలిసింది. వీరి ద్వారా వెళ్లిన బిల్లులు క్లియర్ చేస్తున్నారని, సీరియల్ సిస్టమ్ అమలు కావడం లేదని కొందరు గుత్తేదారులు ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేస్తున్నారు.గణాంక, ప్రీ ఆడిట్ విభాగాల్లో ఉద్యోగులు పైరవీలు చేస్తున్నారని ప్రచారం సాగుతోంది. కొత్త ఇంటి నంబర్లు, ఆస్తిపేరు మార్పిడిల దస్త్రాలు పరిష్కరించే పేరుతో కొందరు వార్డు అధికారులు పౌరుల నుంచి నగదు వసూలు చేస్తున్నారు.

# తగ్గని వరద.. తీరని వేదన

**కాశీబుగ్గ–నవభూమి:** భారీ వర్షాలు కురిసి రెండు వారాలవుతున్నా.. ఎనుమాముల చాకలి ఐలమ్మనగర్ గుడిసె కాలనీని వరదనీరు వీడటం లేదు. తాత్కాలికంగా వేసుకున్న గుడిసెలు, రేకుల షెడ్ల చుట్టూ వరద నిలిచి పోవడంతో చాలామంది బంధువుల ఇళ్లలో తలదాచుకుంటున్నారు. కొందరు గత్యంతరం లేక నీళ్లలోనే ఉంటున్నారు. వరంగల్ మండలం ఎనుమాముల శివారు కోట చెరువు సర్వేనంబరు 100లో సుమారు 200 మంది మూడు, నాలుగేళ్లుగా గుడిసెలు వేసుకొని ఉంటున్నారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చాకలి ఐలమ్మనగర్ పూర్తిగా నీటమునిగింది. వారంరోజుల పాటు గుడిసెవాసులకు గ్రేటర్ వరంగల్ ఆశ్రయం కల్పించింది. వానలు తగ్గడంతో పునరావాస కేంద్రం ఎత్తివేశారు. కాలనీలోని అంతర్గత రోడ్లు, సామాజిక మరుగుదొడ్డి(కమ్యూనిటీ టాయిలెట్) చుట్టూ వరదనీరు నిలిచింది. నీళ్లు తొలగించడానికి అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

